సాక్షి e-paper

# పేదలకు మంచి విద్య అందించడమే ధ్యేయం

గూడూరు, న్యూస్‌లైన్ :

చదువుకునేందుకు ఆర్థిక స్థోమత లేని తెలివైన విద్యార్థులను దత్తత తీసుకొని ఉన్నత విద్య అందించడమే తమ ఫౌండేషన్ ధ్యేయమని డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ వ్యవస్థాపకులు బొమ్మిరెడ్డి సురేంద్రరెడ్డి అన్నారు. రెండో పట్టణంలోని పొన్నలూరు శ్రీనివాసులరెడ్డి మున్సిపల్(సీతమ్మ బడి) ప్రాథమిక పాఠశాలలో రాజీవ్ విద్యామిషన్, డ్రీమ్ ఇండియా ఫౌండేషన్ సంయుక్తంగా నిర్మించిన మరుగుదొడ్లు, తాగునీటి పథకాలను రాజీవ్ విద్యామిషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ యుగంధర్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సురేంద్రరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్థోమత లేని 14 మంది విద్యార్థులను పట్టణంలోని ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో చేర్పించినట్లు చెప్పారు. రాజీవ్ విద్యామిషన్‌తో కలిసి మున్సిపల్ పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగునీటి సౌకర్యాలను త్వరలో కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు తహసిల్దార్ పెంచలకిషోర్, అల్లూరు ఆదిశేషారెడ్డి, శివకుమార్‌రెడ్డి, నాశిన నాగులు, జానకిరామిరెడ్డి, దశరథరామిరెడ్డి, దయాకర్‌రెడ్డి, మయూరి శ్యామ్, నాగేంద్రప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, రత్నం పాల్గొన్నారు.



మరుగుదొడ్లు, తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం